




18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి



5లో






# వైభవంగా వాయులింగేశ్వరుని రథోత్సవం





**మార్మోగిన హర హర మహాదేవ నామస్మరణ**
**బ్రహ్మ రథికుడై సాగిన సర్వేశ్వరుని రథోత్సవం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**


శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం హర హర మహాదేవ.. జైజై కాళి, జై భద్ర కాళి నినాదాలతో హెూరెత్తిన దక్షిణ కైలాసం. సాక్షాత్తు బ్రహ్మదేవుడు బ్రహ్మాండ నాయకుని రథోత్సవానికి రథికుడై సాగినివేళ శ్రీకాళహస్తి పురవీధులు భక్త కోటితో పులకించింది. జోడు రథాలపై స్వామి అమ్మవార్లు నాలుగు మాడా వీధుల్లో విహారిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బ్రహ్మరాత్రిని పురస్కరించుకొని

మిగతా 8లో

## 3న గ్రీన్ హైడ్రోజన్ యూనిట్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ముఖ్యమంత్రి మార్చి 3న రాక్‌మన్ ప్లాంట్ పాగలి నందు గ్రీన్ హైడ్రోజన్ యూనిట్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. హీరో గ్రూప్స్ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ ను రాక్ మన్ ప్లాంట్, పాగలి గ్రామం ఏర్పేడు మండలం నందు వర్చువల్ విధానంలో అమరావతి నుండి ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జెసి శుభం బన్సల్‌తో కలిసి నేటి గురువారం ఉదయం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. మార్చి3 న సోమవారం ఉదయం 10.20 గంటలకు సదరు హీరో గ్రూప్స్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటును ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారని, అందుకు సంబంధించి పాగలి రాక్ మన్ ప్లాంట్ నందు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. పెండాల్ ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్స్ పరికరాల ఏర్పాటు,సీటింగ్, విద్యుత్తు ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, విధులు కేటాయించబడిన అధికారులు అత్యంత బాధ్యతగా హాజరుకావాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ విజయ్ భరత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మారుతి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, తహసీల్దార్ ఏర్పేడు భార్గవి తదితరులు రాక్ మన్ ప్లాంట్ నందు సిఎం వర్చువల్ ప్రారంభోత్సవ స్థల పరిశీలన చేసి సంబంధిత అధికారులకు, ప్లాంట్ వారికి పలు సూచనలు చేశారు.



## పురుషామృగ వాహనంపై సోమస్కందమూర్తి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలోని కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం కామాక్షి సమేత సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభ మైంది. ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా

మిగతా 2లో



## వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి.. డైరెక్టర్

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక కార్యాలయంలో గురవారం గుంటూరు రీజనల్ డైరెక్టర్ ఎస్.హరికిష్ణ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సూళ్ళూరుపేట పురపాలక సంఘంలోని ఇంటి పన్నులు నూటికి నూరుశాతం వసూలు చేయ లన్నారు. అంతే కాకుండ పబ్లిక్ గ్రీవెన్స్, పట్టణ ప్రణాళిక విభాగం నందు ప్లాన్ ప్రూవల్, పార్కి సుందరీకరణ ఇంజినీరింగ్ విభాగం నందు అభివృద్ది పనులు, వేసవి సీజన్ లో త్రాగు నీటి పై కార్యచరణ ప్రణాళిక, పారిశుధ్య కార్యక్రమాలు, అదేవిదంగా సాస మరియు మెప్మా కార్యక్రమాలపై చర్చించారు. పురపాలక సంఘంలో ఇంటి వసూలు చేస్తున్న వారు సకాలంలో వసూలు చేయలన్నారు. ఇప్పటివరకు 50 శాతం పన్ను వసూలు చేయని వారికి చట్టపరంగా ప్రోకాజ్ నోటీసులు జారీ చేయాలని కమీషనర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రణాళిక విభాగంలో ప్లాన్ ప్రూవల్ సగ్రామంగా లేని కట్టడాలపై ఇంటి యజమానులకు ముందగా నోటిసులు జారీ చేయలన్నారు. అంతే కాకుండ పారిశుధ్య కార్యక్రమాలు శ్రద్దగా నిర్వహించాలని వార్డు శానిటేషన్ కార్యదర్శులకు ఆదేశాలు జారీచేశా రు. ఈ సమిక్ష సమావేశంలో సూళ్లూరుపేట పురపాలక సంఘం కమీషనర్ కె. చిన్నయ్య, మేనేజర్, పి.శ్రీనివాసు, రెవిన్యూ ఆఫీసర్ పి.యం.వి. నారాయణ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. రమేష్, శానిటరి ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, డి.సతీష్, అడ్డిన్లు, కార్యదర్శులు సాల్గొన్నారు.

## మున్సిపల్ బహిరంగ వేలం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయం నందు 27వ తేదీ ఉదయం




జరిగిన బహిరంగ వేలంలో హెచ్ పాడియు న్నారు. వారపు సంత సర్కారు వారి పాట 11,38000 హెచ్ పాటదారుడు శ్రీని వాసులు జీఎస్టీతో కలిపి మొత్తం 13,92.400 దినసరి కూరగాయల మార్కెట్ సర్కారి వారి పాట 18,18000, జానకిరామ్ జీఎస్టీతో కలిపి21,51.140 పాడినవారు మొత్తం 35, 43. 540 మాంసపు దుకాణాలలో రూము 1,3,4, లకు నెల సరి అద్దె రూ5.200 చొప్పున కేటాయించడమైనది. చింతచెట్ల పలసాయము, భూమ్మీదొడ్డి చెరువు, నీళ్ల కుంట చెరువు, డాక్టర్ వైయస్సార్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెంబర్ 12 జే ఆర్ వై మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 11 లకు మాంసపు దుకాణాలలో రూమ్ నెంబర్ 2కు సరైన డిపాజిట్ దారుడు లేనందున వాయిదా వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అధునాతన ల్యాబ్



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రిలో అధునాతన ల్యాబ్ ఏర్పాటు పై ఆస్పత్రి సూపరింటెండెంట్ మమతా రాణి, ఆర్.ఎం.ఓ శారదమ్మ, ఆసుపత్రి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, ఇంజనీర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు చేసిన ఎమ్మెల్యే ఎన్.అమరనాథ రెడ్డి ఇంకను రోగులకు మెరుగైన వైద్యం అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పులు రెఫర్ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

# పురుషామృగ వాహనంపై సోమస్కందమూర్తి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.









## పీఎఫ్ చెల్లింపును వేగవంతం చేయాలి

### ఎస్టీయూ నాయకుల డిమాండ్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** పదవీ విరమణ చెందిన ఉద్యోగుల పి ఎఫ్ తుది మొత్తాల చెల్లింపులో నెలకొన్న జాప్యాన్ని నివారించాలని గురువారం ఉదయం ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, మోహన్ యాదవ్‌లు, జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో రవికుమార్ నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ



సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ పదవీ విరమణ చెంది ఏడాది పైబడుతున్నా, వారి ఖాతాల్లో ఉన్న పీఎఫ్ సొమ్మును చెల్లించడానికి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పి ఎ ఫ్ ఆడిట్ విభాగంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. పీ ఎఫ్ ఖాతాల క్రమబద్ధీకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని అందరూ డ్రాయింగ్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేయాలని, అకాల మరణం పొందిన పంచాయితీ రాజ్ శాఖ పరిధిలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, ఏ శాఖలోనైనా కారుణ్య నియామకం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఈవో రవికుమార్ నాయుడు మాట్లాడుతూ తుది మొత్తాల చెల్లింపులు వేగవంతం అయ్యేలా సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తక్షణమే ఆడిట్ విభాగం అధికారులకు దిశా నిర్దేశం చేశారు .కారుణ్య నియామక ప్రక్రియలో వీలైనంత త్వరగా న్యాయం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు శ్రీనివాసులు,చంద్రన్, మధుబాబు, ఉమాపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం శివపార్వతుల కల్యాణం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని గూడలి గ్రామంలోని కొండపై వెలసియున్న ప్రసిద్ధి గాంచిన పర్వతవర్ధిని సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి-లక్ష్మీ కవితమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యుల తో కలిసి ఆధ్యాత్మిక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శర్మ అర్చక బృందం వేద మంత్రాల మధ్య పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను వేదపండితులచే హిందూ సంప్రదాయబద్ధంగా పుష్పాలతో అలంకరించి, పూల దండలతోతీర్చిదిద్దారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి- లక్ష్మీ కవితమ్మ దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించారు. పట్టు వస్త్రాలల్లో కొలువు



దీరిన శివపార్వతుల కల్యాణం ఎంతో కమణీయంగా సాగింది. పలుమల్లు వెంకటకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయానికి చేపట్టిన విద్యుదీప అలంకరణ, బాణాసంచా వేడుకలతో ఎంతో శోభాయమానంగా వెలిగిపోయింది. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల సందర్శనంతో శివన్మామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది., మంగళ వాయిద్యాల తో గోచరిస్తూ, మంత్రోచ్ఛరణతో పార్వతీ పరమేశ్వరులను భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.





## మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారించాలి

### గూంటూరు రీజనల్ డైరెక్టర్ సూర్య దేవర హరికృష్ణ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఇంటి పన్నులు,మున్సిపాలటీకి సంబంధించిన దుకాణల బకాయిలు తదితర వాటిని నూరుశాతం వసూలు చేసేలా మున్సిపల్ శాఖ గూంటూరు రీజనల్ డైరెక్టర్ సూర్య దేవర హరికృష్ణ సూచించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో గురువారం సచివాలయ సిబ్బందితో పాటు బిల్ కలెక్టర్లతో సమీక్ష సమావేశం జరిపారు. మున్సిపాలిటీకి సంబంధించి ఇంటి



పన్నులతో పాటు దుకాణాల లీజుబకాయిలు చాలా పేరుకుపోయి ఉన్న విషయాన్ని గుర్తించారు. దీనిపై కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంకా మున్సిపాలిటీకి సంబంధించి వివిధ రికార్డులను ఆర్డీ పరిశీలన చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఏఈ చంద్ర, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆటో బోల్తాపడి ప్రయాణికులకు గాయాలైన ఘటన



నాయుడుపేటలో చోటుచేసుకుంది. నాయుడుపేట -వెంకటగిరి మార్గంలో అదుపుతప్పి ఆటో స్వర్ణముఖి బ్రిడ్జిపై నుంచి నదిలో పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోను బొలెరో వాహనం ఢీకొట్టినట్టు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణం ఓంశ్రీసాయిరాం చార్టీస్ వృద్ధాశ్రమంలో పేపళ్ల కృష్ణమ్మనాయుడు ధర్మపత్ని పేపళ్ల సుబ్బమ్మ11వ వర్ధంతి సందర్భంగా, మనుమడు పేపళ్ల అమరయ్య నాయుడు కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. అమరయ్యనాయుడు మాట్లడుతూ ప్రగతి సేవాసంస్థ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ప్రగతి సేవాసంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరీ కాటూరు శ్రీనివాసులు, సభ్యులు మురళి, శ్రీనివాసరావు, పిల్లెళ్ల శ్రీనివాసులు, కేఆర్‌యం, రాము, కోనేరు రాంబాబు, సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటేశ్వర్లునాయుడు పాల్గొన్నారు.



## అబ్దుల్ రహీంకి అభినందనలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో మసీదుల (ముతవల్లి) కమిటీలకు అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన అబ్దుల్‌రహీంను పలువురు అభినందించారు. గురువారం గూడూరు మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ తరఫున వెల్ఫేర్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు మహబూబ్ బాషా సెక్రెటరీ షేక్. శానవాజ్ , అప్సర కరీముల్లా లు మసీదులు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ హేమను కలిసి అభినందించారు. షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో మసీదులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ అండదండలతో సౌకర్యాలను కల్పించి ముస్లిం పెద్దల ఆశీర్వాదాలు పొందాలని రహీంకు సూచించారు.

## తుమ్మలకు ఎమ్మెల్యే సన్మానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** తిరుమల పర్యటనలో భాగంగా చిల్లకూరులో బసచేసిన తెలంగాణ వ్యవ సాయశాక మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సన్మానించారు. గురువారం మద్యాహ్నం పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నివాసంలో కలసిన ఎంఎల్‌ఏ తుమ్మలను ఘనంగా సన్మానించారు.



## రోడ్డు ప్రయాదంలో యువకుడు మృతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రక్ డ్రైవర్ వెంటకేష్(43) అక్కడకక్కడే మృతి చెందారు. గురువారం సాయంత్రం ఆదిశంకర కళాశాల వద్ద నెల్లూరు-చెన్నై వైపు వెళ్లు రహదారిపై రహదారి పక్కన నిలిపిన ఉన్న లారీని బొలెరో ట్రక్ నడుపుతున్న డ్రైవర్ అదుపు తప్పి ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు చిత్తూరు జిల్లా వాసిగా పేర్కొంటూ పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు.

## రాత్రి పూట మాత్రమే ఆధార్ సేవలు..!

### కుప్పం పోస్ట్ ఆఫీస్ అధికారుల వైనం
### అధికారుల తీరుపై గ్రామీణ ప్రజల ఆగ్రహం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో రాత్రి పూట మాత్రమే ఆధార్ సేవలు అందిస్తున్నారు. ఆధార్ సేవలు కావాలా.. రాత్రిపూట రావాల్సిందే అన్న రీతిలో కుప్పం పోస్ట్ ఆఫీస్ అధికారులు వ్యవహరిస్తున్నట్టు సామాజిక మాధ్యమంలో విస్తృత ప్రచారం జరుగుతుంది.అయితే కుప్పం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో మాత్రం ఇందుకు విరుద్ధంగా జరుగుతుంది. కార్యాలయ పనివేలల్లో ఆధార్ నమోదుకు వెళుతున్న ప్రజలకు సుమారు నెల రోజులుగా తపాలా అధికారులు సేవలు అందించడం లేదన్న ఆరోపణలు ప్రజల నుండి పెద్ద ఎత్తున వినిపిస్తోంది. నెల రోజులుగా ఆధార్ సేవలు అందించని అధికారులు గత కొన్ని రోజులుగా రాత్రి సమయంలో మాత్రం ఆధార్ నమోదు సేవలను వారికీ కావాల్సిన వారికీ ప్రత్యేకంగా అందిస్తున్నారు.పోస్టు ఆఫిస్ ప్రధాన ద్వారన్నీ మూసివేసి వెనుక దారి నుండీ అధికారుల ఆధార్ సేవలు అందిస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు.అయితే ఈ సేవలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందడం లేదని, ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు రాత్రిపూట ఆధార్ నమోదు చేస్తున్న సమాచారం లేక, ఆధార్ నమోదు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగటిపూట ఆధార్ సేవలు అందించని అధికారులు రాత్రి సమయంలో తమకు కావాల్సినవారికి మాత్రం సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వ జీతభత్యాలు అందుకుంటూ ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు, వారికీ అయిన వారికి మాత్రమే సేవలు అందించడం పై పలువురు సామాజిక కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలతో పాటు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు, విద్యార్థులకు లైన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పిఎంజెఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ గౌతమ్ పేర్కొన్నారు. గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా ఒకటి,



రెండవ పట్టణాల్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా నిర్వహించారు. పిఎంజెఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ ఎం.గౌతమ్ అధికార పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు లైన్స్ క్లబ్ నిర్వహించింది. నెల్‌కాస్ట్ ప్రాంతంలో ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో నీటిని అందించే మోటారు, మూడు సిమెంటు బెంచీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ తో పాటు, జాతీయస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ గత 57 ఏళ్లుగా పేద ప్రజలకు, విద్యార్థులకు గూడూరు లైన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, లైన్స్‌క్లబ్ రాష్ట్ర స్థాయిలో చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం కూడా స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో వీరి సేవలను వినియోగించుటకు నిర్ణయించడం హర్షనేయమని తెలిపారు.అనంతరం డిస్టిక్ గవర్నర్ ను, దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్, సెక్రటరీ శివయ్య, మల్లెమాల మురళి రెడ్డి, రామ్మోహన్, సీనయ్య, రూపేష్, దాతలు ప్రెసిడెంట్ రవిచంద్ర, కళ్యాణ సాయి, కడివేటి రామ్మూర్తి, వాయుగుండ్ల కాంతారావు, హెచ్ఎం భారతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తుల వ్యతిరేకత

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సి బండపల్లి గ్రామ సచివాలయం ప్రాంగణం వద్ద గురువారం గ్రానైట్ లీజు కొరకు వర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ



కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ అధికారి, కుప్పం ఆర్డీవో అధ్యక్షతన నిర్వహించారు. బియాండ్‌స్కేల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ.62 లక్షల పెట్టుబడితో ముద్దనపల్లి గ్రామం, శాంతిపురం మండలం, చిత్తూరు జిల్లాలోని సర్వే నెం. 54/పి వద్ద 4.301 హెక్టార్ల లీజ్ స్థలములో సంవత్సరమునకు కలర్ గ్రానైట్ మైనింగ్-9,465 క్యూబిక్ మీటరు మైనింగ్ ప్రతిపాదనకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న గ్రామస్తులు అనుమతిని ఇవ్వరాదని అధికారులకు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇక్కడ ఉన్నటువంటి రాతి పనులు చేసుకోవడానికి ఇక్కడి వారికే అవకాశం కల్పిస్తామని తెలిపారని, అందులోనూ ప్రతిపాదిత స్థలంలో పనులు చేయడం వల్ల పక్కనున్న దేవాలయం దెబ్బతింటుందని ఇల్లు బీటలు వాలుతాయని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు స్పందిస్తూ మీరు తెలిపిన విషయాలను పై అధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారులు, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ శివయ్య, రాళ్ళబుదుగురు ఎస్సై నరేష్ పలువురు అధికారులు, నాయకులు గ్రామస్తులు కంపెనీ ప్రతినిధులు సర్పంచ్ కుమార్ రాజా ఎంపీటీసీ నామాలప్ప పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను చేసిన నన్నే ఓడించారు.. పనులు చేసే వారిని గుర్తించండి

### ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి పనులు చేసిన వాడినే నన్ను ఓడించారని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. గురువారం వాకాడులో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.5కోట్లతో సామాజిక ఆరోగ్య ప్రభుత్వ ఆసుపత్రిని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా మీకు ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, పనులు చేసిన నన్ను ఓడించారని, గత ప్రభుత్వంలో బిర్యానీ ప్యాకెట్లు ఇచ్చి బస్సులో తిప్పే వారికి ఓట్లు వేస్తే అభివృద్ధి ఏమైనా జరిగిందా, అని ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్థానిక ప్రజలను ప్రశ్నించారు. కొత్తగా ప్రారంభించబడిన ప్రభుత్వ ఆసుపత్రిలో కావాల్సిన మెరుగైన వసతిలతో పాటు ఆస్పత్రికి సంబంధించిన



ప్రత్యేక వైద్యాధికారులు వస్తారని, ఆస్పత్రికి సంబంధించిన కొత్తగా పరికరాలని మంజూరవుతాయన్నారు. ముఖ్యంగా పేదవారికి కూటమి ప్రభుత్వంలో ఇంటి స్థలంతో పాటు గృహప్రవేశం మంజూరు చేస్తానన్నారు, అదే విధంగా ప్రతిగ్రామంలో సీసీరోడ్లు మంజూరు చేస్తానన్నారు, భూస్వాములు నాకు ఓట్లు వేయలేదని నాకు తెలుసని గత ఎన్నికల్లో నాకు ఓట్లు వేసి పేదలు నన్ను గెలిపించారని వారి రుణం తీసుకుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రమీల, నాయకులు కోట శ్రీనివాసులు, సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, తిపలపూడి రమణయ్య. ప్రసాద్ రెడ్డి, మోహన్ నాయుడు, సంపత్ కుమార్, మెగా ఇంజనీరింగ్ సిబ్బంది కుమార్ రెడ్డి, ఆదిశేషు, ఎమ్మార్వో రామయ్య ఎంపీడీవో శ్రీనివాసులు, వివిధ శాఖల సిబ్బంది, వైద్యసిబ్బంది, కోట వాకాడు చిట్టమూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్టీ విజయానికి కృషిచేసిన బీసీలకు ప్రాధాన్యత కల్పించండి

**మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన బిసి జాతీయ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ముఖ్య మంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును గెలిపించడంలోనూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో పూరించనున్న నామినేట్ పదవులలో సముచిత న్యాయం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షణ్ముగం కోరారు. బుధవారం మచిలీపట్నం నందు మంత్రి కొల్లు రవీంద్ర నివాస గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి తిరుమల శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన ప్రతి బీసీ నాయకుడికి సంస్థగతంగా, మరియు నామినేటెడ్ పదవులు లలో న్యాయం జరిగేలా చూడాలని విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు అలాగే తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని కచ్చితంగా బీజీలను అన్ని విధాల ఆదుకుంటుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదివరలో పార్టీ అధ్యక్షులను సైతం కలవడం జరిగిందని ఆ సమయంలో కూడా ఆయన బీసీల కోసం ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పడం జరిగిందన్నారు. బీసీలు ఆర్థికంగా ఎదగడం కోసం అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను వారికి తమ ప్రభుత్వం కచ్చితంగా అందిస్తుందని ఈ సందర్భంగా షణ్ముగం పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో సైతం తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షాలకు కనీస డిపాజిట్లు కూడా లేకుండా గెలవడం తథ్యమని జోష్యం తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఎస్‌బీఐ రూ. 3లక్షల విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ పి.పయని కుమార్ మూడు లక్షల రూపాయలు చెక్కను శ్రీ కాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డికు అందించారు.





## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా దామినేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పైడిపల్లె గ్రామములో జరుగుతున్న 104 సేవల ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ తనిఖి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 4వ గురువారం ఈ గ్రామములో రక్త పోటు, మధుమేహం వంటి దీర్ఘ కాలిక రోగాలతో బాధ పడే వారికి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరు కూడా అంటు వ్యాధులు సోక కుండా జాగ్రత్తలు పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో దాక్టర్ మురళి కృష్ణ డిప్యూటి డిఎమ్ హెచ్ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుంది

**– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తున్న నేపథ్యంలో వాహన కాలుష్యం తగ్గించాలని తదనుగుణంగా వాహనదారులు అడుగు వేయాలని ఆటో రిక్షా యజమానులతో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. రోజు రోజుకు వాహన కాలుష్యం పెరుగుతుండడం వలన, పర్యావరణహిత ఆటో రిక్షాలు ద్వారా బ్యాటరీల ద్వారా నడపాలని రవాణా శాఖ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా జనరల్ సెక్రెటరీ శివ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ తిరుపతి నగరమే ప్రధాన ధ్యేయంగా అందరూ సహకరించాలని ఆటో యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సురక్షితమైన ఇంధనం, తక్కువ నిర్వహణ వ్యయంతో రూపొందించబడిన ఆటో రిక్షాలను నగరంలో ఉండేలా చూడాలని, అలాగే మరిన్ని సిఎన్జీ ఫిల్లింగ్ స్టేషన్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు ఆవశ్యకత ఉందని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపారు. నగరంలో చాలా ఆటోలు ఫిట్నెస్ మరియు పర్మిట్ లేకుండా ఉన్నాయని వాటి వెంటనే పునరుద్ధరించకపోతే వాటిపై కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన వాహన్ పోర్టల్ నందు రవాణా శాఖ తిరుపతి కార్యాలయం నుండి బయోమెట్రిక్ అవసరం లేకుండా వాహన సామర్థ్య ధ్రువీకరణ ఫీజు వసూలు చేసే కౌంటర్ వేయడం ద్వారా బయోమెట్రిక్ అవసరం లేకుండా సులువు తరం చేసి కార్యాలయం నుంచి వెసులుబాటు ఇస్తారని తెలిపారు. తద్వారా గతంలో వాహన యజమాని నుంచి వాహన బదిలీ చేయించుకోనప్పటికిని, ఫైనాన్షియర్ ద్వారా సమస్యలు ఉత్పన్నమైనప్పటికిని, వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్ర ఫీజు చెల్లింపుకు ఆక్షేపనీయం లేకుండా కార్యాలయ సిబ్బంది సహకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికా నాజ్, స్వర్ణలత, పరిపాలన అధికారి విజయ ప్రశాంతి పాల్గొన్నారు.

## జిల్లాకు ఎరువుల సరఫరా పెంపు అవసరం

**– ఎంపీ మద్దిల గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి 2025–26 ఖరీఫ్ మరియు రబీ సీజన్‌ల కోసం అవసరమైన ఎరువుల సరఫరా పెంచేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్.సి.ఐ.ఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌లకు లేఖ రాశారు. 2024–25 వ్యవసాయ సంవత్సరంలో 1,19,141 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించబడ్డాయని తెలిపారు. రైతుల అవసరాలను, పెరుగుతున్న వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2025–26 సంవత్సరానికి 25% పెరుగుదల అంటే 1,54,131 మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరా అవసరమని తన లేఖలో పేర్కొన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించేందుకు, జిల్లాలో రిటైల్ డీలర్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం 258 ప్రైవేట్ డీలర్లు, 36 వ్యవసాయ సహకార సంఘాలు ఎరువుల పంపిణీలో ఉన్నాయని, పెరుగుతున్న వ్యవసాయ విస్తరణకు అనుగుణంగా డీలర్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. రైతుల ఉత్పాదకత పెంపు, ఆహార భద్రత లక్ష్యాలను సాధించేందుకు సరఫరా పెంపు ఎంతో కీలకమని ఆయన లేఖలో స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తగిన చర్యలు తీసుకుని, అవసరమైన ఎరువుల నిల్వలు సమర్థవంతంగా పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలోని 5వ వార్డు సచివాలయాన్ని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. వార్డు సచివాలయంలో కార్యదర్శుల హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సమయపాలన పాటించాలని, పన్నుల వసూళ్లలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. వివిధ పనులపై వార్డు సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాల న్నారు. అనంతరం కమిషనర్ కొంగారెడ్డిపల్లి, పుత్తూరు రోడ్డులో పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. పుత్తూరు రోడ్డులో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన అంచనాలు రూపొందించి సమర్పించాలని ఏఈని ఆదేశించారు. నగరం మొత్తంలో లైటింగ్ వ్యవస్థ ఆటోమెటిక్ సెన్సార్ విధానంలో పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల శుభ్రత పనులను తనిఖీ చేశారు. కమిషనర్ వెంట ఎంహెచ్వో డా లోకేష్, ఇతర అధికారులు ఉన్నారు.





## దువ్వాడ శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**-11 సీట్లతో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా రాదు**
**-జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని,లేనిపక్షంలో అతని నియోజకవర్గ ప్రజలతోనే పాదరక్షలతో పూజ చేయించాల్సి ఉంటుందని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ 50 కోట్లు తీసుకున్నాడని దువ్వాడ చేసిన ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు.సినిమాలో నటిస్తే రోజుకు రెండు కోట్లు సంపాదించే వ్యక్తికి 50 కోట్లు తీసుకునే గతి పట్టలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే పవన్ తన సొంత డబ్బులు ఆత్మహత్య చేసుకున్న వందమంది కౌలు రైతు కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఇచ్చిన చరిత్ర తమ అధినేతదన్న విషయం దువ్వాడ గుర్తుంచుకోవాలన్నారు.పదేళ్లుగా పార్టీని నిలబెట్టుకుని రాష్ట్ర శ్రేయస్సు కోసం పనిచేస్తున్న గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. 18 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే ఆ పార్టీ అధినేతకు ప్రతిపక్ష నేత హోదా వస్తుంది. అలాంటిది 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ రకంగా ప్రతిపక్ష నేత హోదా జగన్ కు వస్తుందో శృంగార దువ్వాడ చెప్పాలన్నారు. అనంతరం జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ..మంగళవారం అసెంబ్లీలో జరిగిన గవర్నర్ ప్రసంగానికి అడుగడుగునా అడ్డుపడుతూ, కనీసం 11 నిమిషాలు కూడా అసెంబ్లీలో గడపకుండా వాక్ అవుట్ చేసిన నీచ చరిత్ర వైసిపిదని ఛీత్కరించారు. రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష నేతగా హోదా ఇవ్వకుండా చీకొట్టినా, సిగ్గు లేకుండా ప్రతిపక్ష నేత హోదా అడగడం విడ్డూరంగా ఉందన్నారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని మాట్లాడుతూ దువ్వాడ చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని, ఒకవేళ ఆయన చెప్పింది నిజమని నిరూపించాలని, లేనిపక్షంలో పళ్ళు రాలగొట్టి ఆయన చేతిలో పెడతామని హెచ్చరించారు. భార్య ఎందుకు ఇద్దరు కుమార్తెలను గాలికి వదిలి ప్రియురాలు దివ్వల మాధురితో కులికే నీకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. సమావేశంలో జనసైనికులు హేమకుమార్, కొండా రాజమోహన్, సుమన్ బాబు, మునస్వామి, ఆనంద్, రాజేష్ ఆచారి, వినోద్,కిషోర్, ఆది, రమేష్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల రథోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి. అమ్మవార్లు రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామి అమ్మవార్ల రథాలను భక్తులతో కలిసి లాగడం జరిగింది. నేల ఈనిందా అనే రీతిలో ప్రజానీకం భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు అయ్యారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి

**- ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టండి**
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీమణికంఠ చందోలు**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 01 న గంగాధర నెల్లూరు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పకడ్భందీగా చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో మార్చి 01 న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేపట్టనున్న సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పి. వెంకటేష్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో కలసి జి.డి.నెల్లూరు హరిజనవాడలో సభా వేదిక, రామానాయుడుపల్లిలో హెలిప్యాడ్, తదితర ప్రాంతాలో ఏ ఎస్ ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు





చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యల పై దిశా నిర్దేశం చేశారు. హెలిప్యాడ్ వద్ద, కాన్వాయ్, ప్రజా వేదిక, ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, కార్యక్రమ నిర్వహణలో లోటుపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ చేసే లబ్ధిదారులతో మాట్లాడి కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి,అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, అడిషనల్ ఎస్.పి శివానంద కిషోర్, సీఎం సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్,డీఎస్పీ సాయినాథ్, సి ఎం సెక్యూరిటీ డి ఎస్ పి రాజ్ కుమార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# కుమారధార తీర్థ ముక్కోటిపై అదనపు ఈఓ సమీక్ష





**తిరుమల, మేజర్‌న్యూస్:** మార్చి 14వ తేదిన తిరుమలలో జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటి పై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారధార తీర్థ ముక్కోటికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 14వ తేది ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే భక్తులను కుమారధార తీర్థానికి అనుమతిస్తామన్నారు. అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించమని తెలిపారు. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచాలని, అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంజినీంగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన షెడ్లు, మార్గమధ్యలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అంబులెన్స్‌లు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

**శ్రీవారి తెప్పోత్సవాలపై అదనపు ఈవో సమీక్ష**

మార్చి 9 నుండి 13వ తేది వరకు తిరుమలలోని శ్రీవారి ఆలయ పుష్కరిణిలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తెప్పోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాగా తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 09న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 11న శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల మధ్య తెప్పోత్సవాలు జరగనున్నాయి.

**ఆర్జిత సేవలు రద్దు :** తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

**తిరుమలలో వేసవి ఏర్పాట్లపై అదనపు ఈఓ సమీక్ష**

తిరుమల శ్రీవారి దర్శనార్థం వేసవిలో విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో గురువారం వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. యాత్రికుల అవసరాలను తీర్చడానికి తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని ఆలయ అధికారులకు సూచించారు. యాత్రికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత నిల్వ ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. రాబోవు వేసవిలో తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు మార్చి 01, 2025 నుండి మే 31,2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర



సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా గురువారం నాడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఫిబ్రవరి 28,2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 01,2025 నుండి మే 31, 2025 వరకు అక్రిడేషన్ పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డిఎంఏసి చైర్మన్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

# శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 33 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, లక్ష్మణ్, దినేష్, ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మనీ,ముని చంద్ర, కత్తిమని, ముని కుమార్, వీర మహిళలు, శారద, గాయత్రి ,బత్తేమ్మ,,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ అన్నదానం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తిలో రథోత్సవం సందర్భంగా గురువారం శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాళహస్తి పట్టణం నగరి వీధిలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు భాగ్యలక్ష్మి చెంచు రెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు స్వయంభుగా వెలసివాయు లింగ రూపంలో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న శ్రీకాళహస్తిలో మహాశివుని రథోత్సవం నాడు వేలమంది భక్తులు మాడ వీధులలో రథంపై ఊరేగుతున్న స్వామి అమ్మవార్లను దర్శించి తరించటానికి వచ్చిన భక్తులకు మేము మా అసోసియేషన్ తరపున అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది భవిష్యత్తులో మా అసోసియేషన్ ద్వారా విభిన్న సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నందుకు సంతోషిస్తున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.



**ఎస్టీయు అన్నదానం :** శ్రీకాళహస్తీశ్వరా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం సందర్భం ఎస్టియు తిరుపతి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గుమ్మడి మురళి తల్లితండ్రులు గుమ్మడి తిరుపాలమ్మ. గుమ్మడి పెంచలయ్య జ్ఞాపకార్థం శ్రీకాళహస్తి పట్టణంలో అన్నదానం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రత్యేక అతిథిగా సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య. గుండాల బాబు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నంది వాహనపై ఊరేగిన శివపార్వతులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక చెరువు వద్ద వెలసిన సిస్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం ఆలయంలో లింగోద్భావ అభిషేకం, అభిషేకం ప్రత్యేక పూజలు, వైభవంగా నిర్వహించారు రాత్రి నందివాహనపై స్వామి అమ్మవార్లు ఊరేగారు. ఓబయదాతలుగా మాధవి హరిప్రసాద్, పాలపురెడ్డి శ్రీదేవి ప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, దేవస్థానం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలక ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కోశాధికారి కృష్ణస్వామి రాజు, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని గోసుల కురపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి మండల పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సహకారంతో ఆలయ ప్రహరీ కూడా నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. భూమి పూజ సందర్భంగా స్థానిక నాయకులు గ్రామస్తులు రమేష్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్ర బద్ధంగా భూమి పూజ నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్, పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు ఆవుల రామచంద్ర, వేలూరి సుబ్రహ్మణ్యం, పవన్,కళ్యాణ్, జయరాం,మరాఠీ నాగరాజ, బేటప్ప, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాయలచెరువు శ్రీ శక్తి పీఠంను సందర్శించిన తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు వద్ద వెలసిన శ్రీ శక్తి పీఠాన్ని శ్రీ తుమ్మల నాగేశ్వర రావు సందర్శించారు. పీఠ ప్రధాన కార్య నిర్వహణాధికారి శశిభూషణ్‌కి స్వాగతం పలికి పీఠ దేవతల విశిష్టత తెలియజేశారు. అనంతరం కుర్తాళ శ్రీ సిద్దేశ్వరీ పీఠాధిపతులు, నడిచే దైవం పరమహంస పరివ్రాజకాచార్యులు, శ్రీ శక్తి పీఠ వ్యవస్థాపకులు, జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి, మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతీ స్వామినిఆశీస్సులు పొందారు. పీఠ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్వహణ కార్య నిర్వహకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జాతీయస్థాయి క్రీడల్లో సత్తా చాటిన ఎస్పీడబ్ల్యూజేసీ విద్యార్థినిలు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల(ఎస్పీడబ్ల్యూజేసీ) విద్యార్థినిలు వివిధ జాతీయ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరందరినీ జిల్లా విద్యాధికారి కెవిఎన్. కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ ఎస్.సురేష్,నెల్లూరు వ్యాయామ ఉపాధ్యాయుడు జి. ప్రసాద్ విద్యార్థిలకు ప్రశంసా పత్రాలను అందజేసి ప్రత్యేకంగా శుభాభినందనలు తెలియజేశారు. అదేవిధంగా వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ సాయి సుమతిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ డా.భువనేశ్వరి మాట్లాడుతూ..రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ,టిటిడి యాజమాన్యం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని, చదువుతోపాటు వీరికి కావాల్సిన మనోస్థైర్యాన్ని, మానసిక వికాసాభివృద్ధికి,సర్వతో ముఖా భివృద్ధికి దృష్టి సారిస్తూ అనేక రకాలైన ప్రేరణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థినిలు గెలుపొందిన వివిధ క్రీడలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 3 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలో జరిగిన 68వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్ 19 లో టి. సాయి, వై.గంగాభవాని, ఎస్.ధరణి, ఉత్తరప్రదేశ్ లోని మీరుట్‌లో జరిగిన అండర్ 19 కుస్తీ పోటీల్లో ఆర్.లక్ష్మీ లావణ్య,కె.రెడ్డి జీవన, ఇ.సౌమ్య, 68వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్ 17 లో మధ్యప్రదేశ్ లోని నర్సింగాపూర్లో జరిగిన కబడ్డీ పోటీల్లో ఎమ్.లిఖిత, 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ 19 లో రాంచీలోని జార?ండ్ లో అథ్లెటిక్స్ లో ఎస్. అమ్రిన్,68వ స్కూల్ గేమ్స్ అండర్ 19 జూడో విభాగంలో పంజాబ్‌లో జరిగిన జూడోలో ఎమ్.రేవతి,68వ స్కూల్ గేమ్స్ పంజాబ్ లోని పటియాలలో జరిగిన బాస్కెట్ బాల్ క్రీడల్లో వి. మోక్ష. వీరంతా వివిధ రాష్ట్రాలకు వెళ్లి అక్కడి క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మూడు ఇండియన్ బ్యాంక్ పరిధిలో 68 బీసీ కార్పొరేషన్ యూనిట్ల రుణాలకు 446 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో అమర్నాథ్ తెలిపారు. గురువారం మండలంలోని వెదురుకుప్పం, పచ్చికాపలం, దేవళం పేట ఇండియన్ బ్యాంక్ లకు సంబంధించి 68 యూనిట్లు మంజూరు కాగా గురువారం జరిగిన ఇంటర్వ్యూలకు 446 మంది అభ్యర్థులుహాజరైనట్లు ఎంపీడీవో వివరించారు. పచ్చికాపలం ఇండియన్ బ్యాంక్ పరిధిలో 25 యూనిట్లకు, వెదురుకుప్పం ఇండియన్ బ్యాంక్ పరిధిలో 23యూనిట్లకు, దేవళం పేట ఇండియన్ బ్యాంక్ పరిధిలో 20 యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## శ్రీ అంగాలపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ నేతలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట నాటారు వీధిలో వెలసిన శ్రీ అంగాలపరమేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా గురువారం ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్. మునిరత్నం దంపతుల సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుడి ధర్మకర్త మండలి రాజప్ప నాటారు, కృష్ణ నాటారు, ప్రకాష్ నాటారు వారికి తీర్థప్రసాదాలు అందించి దుశాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, కొత్తపేట యూనిట్ ఇంచార్జ అప్పు(ముఖేష్), 15వ వార్డ్ పార్టీ అధ్యక్షులు సుకుమార్, ప్రకాష్, గుడి ధర్మకర్త రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురి చెప్పే కార్యక్రమం పాలాభిషేకం నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.





## స్టూడెంట్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గురు వారం స్థానిక ఎమరాల్డ్ కాలేజీ నందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ(పిడిఎస్ఓ) ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ సభపై "స్టూడెంట్ ప్రత్యేక సంచిక" ఆవిష్కరణ సభ జరిగింది.ఈ సభకు పిడిఎస్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. ఆష అధ్యక్షత వహించారు.ఈ సభలో కార్మిక నాయకులు ఎస్.మీరయ్య ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనా జాతిహననమే లక్ష్యంగా ఇజ్రాయిల్ 15 నెలల పాటు సాగించిన యుద్ధంలో 45 వేలకు పైగా పాలసీనియన్లు మరణించారని అన్నారు. ఐక్యరాజ్యసమితి,అంతర్జాతీయ న్యాయస్థానం చేసిన హెచ్చరికలను కూడా లెక్కచేయకుండా పాలస్తీనాలో మారణ హోమాన్ని సాగించిందని, ఇజ్రాయిల్.అమెరికా ప్రపంచ పటంలోనే లేని ఇజ్రాయిల్ ను సృష్టించి,ఆయుధాలను,లక్షల కోట్ల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పాలస్తీనా పై దాడులను ప్రోత్సహించిందని తెలిపారు. గత నెలలో కాల్పుల విరమణను ప్రకటించినప్పటికీ, గాజాను మొత్తంగా స్వాధీనం చేసుకుంటామని,పాలస్తీనా ప్రజలు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించాడు.పాలస్తీనీయుల్నీ ఆ దేశం నుంచి తరిమేసి,ఆ దేశంలోని చమురు, గ్యాస్ నిక్షేపాలపై ఆధిపత్యం సాధించి, ఆ వనరులను దోచుకోవడం కోసం అమెరికా సాగిస్తున్న చర్యలను,78 ఏళ్లగా ఇజ్రాయిల్ - పాలస్తీనా మధ్య జరుగుతున్న వివాదాన్ని, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమాన్ని, పాలస్తీనా ప్రజల పోరాటాన్ని వివరిస్తూ తీసుకువచ్చిన "స్టూడెంట్ ప్రత్యేక సంచిక" ను అందరూ చదవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్వీ యూనివర్సిటీ డాక్టర్: డి.గోవిందులు మాట్లాడుతూ..ఒక చిన్న దేశంపై సామ్రాజ్యవాద దేశాలన్నీ కలసి యుద్ధం చేస్తూ పసి పిల్లల్ని మహిళల్ని చంపుతూ ఆ దేశాన్ని నెత్తుటి మయం చేశాయని,పాలస్తీనా-ఇజ్రాయిల్ యుద్ధాన్ని రెండు దేశాల మధ్య యుద్ధంగా చూడకూడదని ప్రపంచంలో జరుగుతున్న సామ్రాజ్యవాదానికి ప్రతిబింబంగా చూడాలన్నారు.ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలన్న సామ్రాజ్యవాద కాంక్ష చాలా ప్రమాదమని అన్నారు.మనదేశంలో కూడా మతోన్మాదులు పెట్రేగిపోతున్నారని పాలస్తీనాన్ని ధ్వంసం చేసినట్లే మన దేశాన్ని ధ్వంసం చేసే కుట్రలు పన్నుతున్నారని, మతోన్మాదం బలమైన ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ స్రవంతి,కో-కన్వీనర్ స్రవంతి, కమిటీ సభ్యులు, వివిధ కళాశాలల విద్యార్థులు సభలో పాల్గొన్నారు.

## అండర్-17 టెన్నిస్ బాల్ క్రికెట్ కెప్టెన్‌గా ఇ. ధనశేఖర్



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరిలోఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ లో కృష్ణారెడ్డి శ్రీ చైతన్య విద్యార్థి ఇ . ధన శేఖర్ అత్యంత ప్రతిభ కనబరిచాడు. తన ప్రతిభను గుర్తించి అసోసియేషన్ వారు జాతీయ స్థాయిలో జరగబోవు అండర్ 17 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి కెప్టెన్ గా నియమిస్తూ తమ సొంత ఖర్చులతో తరువాత జరగబోయే అన్ని మ్యాచ్‌లకి దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ మరియు పెద్దలు ఘనంగా సన్మానించి చంద్రగిరి విద్యార్థి జాతీయ స్థాయికి కెప్టెన్‌గా ఎన్నికవ్వడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. ఇంతటి గొప్ప స్థాయికి చేరినటువంటి విద్యార్థికి పాఠశాల చైర్మన్ కృష్ణా రెడ్డి, ప్రిన్సిపల్ సురేష్ అభినందనల ుతెలియజేస్తూ మావిద్యార్థులని చదువుతోపాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని, మునుముందు ఇలాంటి ఎంతోమంది విద్యార్థులని తయారు చేయగలమని ధీమా వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మహాశివరాత్రి కానుకగా బోనస్ ఇవ్వాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులందరికీ ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కైలాసిగా పేరు పొందిన శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించుకుంటామని ఈ శివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారని ఈ సందర్భంగా శ్రీకాళహస్తిని అత్యంత సుందర వదనంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పారిశుద్ధ్య కార్మికుల దేనిని. అందులో వారు అహర్నిశలు కృషి చేస్తూ ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికుల అందరికీ శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి కార్మికుల ను గుర్తించి వారికి తగిన విధంగా బోనస్ లు ఇస్తున్నట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మికుల కష్టాలను గుర్తించాలన్నారు దేవుని సన్నిధిలో సేవ చేయడం కార్మికులు తమ బాధ్యతగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు కార్మికులకి తగిన విధంగా న్యాయం చేయకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.



## భూసార పరీక్ష పత్రాల ఫలితాలపై అవగాహన

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో భూసార పరీక్ష పత్రాల ఫలితాలపై అవగా హన కార్యక్రమాన్ని గురువారం నాడు సోడిగానిపల్లి, పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ పీయం ప్రణామ్ భూసార పరిరక్షణ పథకం కింద రైతులు తప్పని సరిగా భూసార పరిరక్షణ పరీక్షలు చేయిం చుకుని పంటలలో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయధికారి నాగరాజు రైతులకు సూచించారు. మండల పరిధిలోని కనమనపల్లి, బెగ్గిలపల్లి సోడిగానపల్లి, అగరం గ్రామాలలో భూసార పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లా డుతూ భూసార పరీక్ష పత్రం ఆధారంగా నేల రకము, వివిధ పోషకాల లభ్యత, నత్రజని, భాస్వరం, పొటాషియం, సూక్ష్మధాతుల లభ్యత తెలుసు కోవచ్చని. తద్వారా రైతు ఏ ఏ ఎరువులు వాడాలి ఎంత మోతాదులో వాడాలి అని తెలుసుకోవచ్చన్నారు. భూసార పరీక్ష పత్రము ఒక్కసారి జారీ చేసిన యెడల మూడు సంవత్సరాల కాలం వరకు రైతు వేసే పంటకు అన్వయించుకుని ఎరువులు వాడుకోవచ్చు. దీని ద్వారా, అవసరమైన మేరకు మాత్రం ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడి తగ్గించుకుని నాణ్యమైన అధిక దిగుబడి పొందవచ్చునని, నేల ఆరోగ్యాన్ని, వాతావరణ ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చు అని తెలిపారు,ఈ పథకం ద్వారా రైతులు ఉచితంగా భూసార పరీక్షలు చేసుకొని మంచి దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. రైతులకు భూసార పరీక్ష పథకం కింద భూసార పత్రాలు కూడా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి అన్నూరు బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలు తగ్గాయి. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అల్లాగుంట గ్రామానికి చెందిన చొక్కా లింగం( 69): ఇతను తమ గ్రామం నుండి రోడ్డుపై నడిచి వెళుతుండగా వెదురుకుప్పం మండలానికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనాల పై వెళుతున్న యువకుడు రోడ్డుపై వెళ్తున్న చుక్కలింగం ఢీకొట్టడంతో గాయపడిన వ్యక్తిని కార్వేటి నగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు, మృతుడు ఇద్దరు కుమారులు ఒక్క కుమార్తె కలరు. మృతుడు స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్ కు చిన్నాయన, ద్విచక్ర వాహనంలో వెళ్తున్న యువకుడు తీవ్ర గాయాలు అయ్యాయి గాయపడిన అతన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. గాయపడిన వ్యక్తికి విషమంగా ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## వైసీపీ నాయకులు విజయానంద రెడ్డి ఆరోపణలు అవాస్తవం

- చిత్తూరు అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం
- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిపై వైకాపా నాయకులు, విజయానంద రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వైకాపా పాలనలో గత ఐదేళ్లు జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గడిచిన 8 నెలల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృషితో చిత్తూరులో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై వైకాపా నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్ సవాల్ చేశారు. గురువారం చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గ బీసీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరుకు మంచి చేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. అసెంబ్లీలో ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మరో ఎమ్మెల్యే పై మాట్లాడారని.. మీరు ఏదైనా మాట్లాడదలిస్తే.. మీ పార్టీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొచ్చి అక్కడ మాట్లాడాలి కానీ ఏ అర్హత ఉందని మీరు చిత్తూరులో కొంతమంది నాయకులు కలిసి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విమర్శిస్తారని ప్రశ్నించారు. కేవలం పార్టీలో ఉనికి కోసమే .. ఇలాంటి పనికిమాలిన పనులు చేస్తే చిత్తూరు ప్రజల్లో చులకన అయిపోతారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సొంత లాభం కోసమో... కేసుల మాఫీ కోసమో.. రాజకీయాల్లోకి రాలేదని.. కేవలం పుట్టిన ఊరుని అభివృద్ధి చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చి ప్రజల మన్ననలు పొంది ఎమ్మెల్యేగా ఎన్నికై వారి కష్టాలు తీరుస్తున్నారన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి అసెంబ్లీలో చిత్తూరు ప్రజల కష్టాలు తీర్చే అడవిపల్లె రిజర్వాయర్ మీదే మాట్లాడారని.. ప్రభుత్వం నీటిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. చిత్తూరు సమగ్ర అభివృద్ధికి రూ.350 కోట్లతో డిపిఆర్ రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. చిత్తూరులో ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పనులు అన్నింటిని పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, మీ ప్రభుత్వంలో ఏదైనా ప్రారంభోత్సవాలు చేశారా అని ప్రశ్నించారు. ఆర్టీసీ రీజినల్ చైర్మన్గా పదవి అనుభవించిన మీరు చిత్తూరులో ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. ఎన్నికల ముందు హడావిడిగా సిమెంట్ రోడ్డు వేశారే తప్ప చిత్తూరు అభివృద్ధికి మీరు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. గడిచిన ఎనిమిది నెలల్లో చిత్తూరులో రూ.15 కోట్లతో సిమెంట్ కాలువలు నిర్మించాము. సిమెంట్ రోడ్లు వేసాం. ప్రారంభోత్సవాలు చేశాం. దీనిపైన చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. గుడిపాల మండలంలో రూ. ఏడు కోట్లతో సిమెంట్ రోడ్లు వేసాం. రూ.2.66 కోట్లతో 131 మంది రైతులకు గోకులం షెడ్లు నిర్మించి ఇచ్చాం. ఈ అభివృద్ధి పైనా చర్చకు సిద్ధమా అనా ప్రశ్నించారు? చిత్తూరు రూరల్ మండలంలో రూ.3.5 కోట్లతో సిమెంట్ రోడ్లు వేసాం, 90 మంది రైతులకు గోకులం షెడ్ల నిర్మించాం ఇదంతా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. గత వైకాపా పాలనలో నగరంలోని ఫారెస్ట్ రోడ్డు ఎంత నరకప్రాయం అయిందో అందరికీ తెలిసిందే.. అలాంటి రోడ్డును కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విస్తరించి అభివృద్ధి చేస్తున్నారు. చిత్తూరు నగరంలో రోడ్లన్నీటిని వెడల్పు చేసే పనులు జోరుగా సాగుతున్నాయి. సెంట్రల్ లైటింగ్ పనులు చెపట్టాం.. ఈ అభివృద్ధిని సవాల్ చేసే దమ్ముందా చిత్తూరులో భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు గాని.. ఎవరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారో బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. చిత్తూరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక.. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కి వస్తున్న మంచి పేరు తట్టుకోలేక కడుపుమంటతో ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారని వైకాపా నాయకులపై మండిపడ్డారు. మీ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల అభివృద్ధితో పోలిస్తే.. గడిచిన 8 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి ఎన్నో రెట్లు ఎక్కువ అని ఈ విషయంలో చిత్తూరులో ఎక్కడికైనా బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి రాష్ట్ర బిసి అధికార ప్రతినిధి వెంకటేష్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, టీడీపీ నగర బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్, మాజీ కార్పొరేటర్ సీ ఎం విజయ, తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ్ కాలేజీ పూర్వ విద్యార్థుల అన్నదానం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం సందర్భంగా విక్రమ్ కాలేజ్ ఇంటర్మీడియట్ 1998-2000 బ్యాచ్ తరపున అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ముఖ్యమైన పండుగ అంటే అందరికీ గుర్తొచ్చేది ఒకటే, అది మహాశివరాత్రి అన్నారు., ఎందుకంటే మిగతా పండుగలు అన్ని దగ్గరలో అందరూ జరుపుకున్న శ్రీకాళహస్తిలో ప్రత్యేకంగా జరుపుకునే ఏకైక పండుగ మహాశివరాత్రి మాత్రమే మరో దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో రథోత్సవం రోజు మిత్రబృందంతో కలిసి అన్నదానం కార్యక్రమం చేపట్టడం ఎన్నో జన్మలు పుణ్యఫలం ఇది ఆ శివయ్య మాకు కల్పించడం అదృష్టమని పూర్వ విద్యార్థులు సంతోషించారు. ఈ విధంగా ప్రతి ఏటా జరిపేటందుకు మా మిత్రబృందం ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు. ముఖ్యంగా ఎన్నో జన్మల పుణ్యఫలమే ఈ శ్రీకాళహస్తిలో జన్మించడమే గొప్పదని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు పులి శ్రీకాంత్. మధు. అనిల్ రెడ్డి. మహేష్ చేతన్. సురేష్ రెడ్డి. శశికాంత్. మురళి. టీ.ఆర్ .బాలాజీ., హేమనాథ్. పుల్లూరు ప్రకాష్. రాకేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకున్న వాళ్లు రెగ్యులైజేషన్ చేసుకోవచ్చు



**తడ, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూమిని అర్హత లేకుండా ఆక్రమించుకొని పురిల్లు గాని, పక్కా ఇల్లు గాని నిర్మించు కొన్న వాళ్లకి జనవరి 1వ తేదీన వచ్చిన జీవో నెంబర్ 30 ప్రకారం రెగ్యులైజేషన్ అఫ్ ఆన్అఫ్జబల్ ల్యాండ్స్ కింద జీవో ఇవ్వడం జరిగిందని తడ తహసిల్దార్ యన్ శరత్ బాబు తెలియజేశారు. ఆక్రమణ చేసిన ప్రతి ఒక్కరూ రెగ్యులైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. రెగ్యులైజేషన్ చేసుకోవడానికి బిపిఎల్ ఫ్యామిలీ అయి ఉండాలని, నెలసరి ఆదాయం 10 నుండి 20 వేలు మాత్రమే అయి ఉండాలని తెలిపారు. హౌస్ సైట్ రెగ్యులైజేషన్ గ్రామ సచివాలయంలో చేసుకోవాలని, హౌస్ టాక్స్, కరెంట్ బిల్లు, హౌస్ సైట్ కి సంబంధించి డాక్యుమెంట్ ఏదైనా ఉంటే గ్రామ సచివాలయంలో రెగ్యులైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు. హౌస్ సైట్ 150 (స్కోర్ యాడ్) వారికి ఉచితంగా, 150 నుండి 300 స్క్వైర్ యాడ్ వరకు బేసిక్ వ్యాల్యూలో 15% తో రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని తడ మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఏ ఆధారాలు లేని వాళ్ళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ స్థలాలను రెగ్యులైజేషన్ చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు.

## యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ భక్తులకు మజ్జిగ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివ పార్వతులు రథోత్సవాన్ని పురస్కరించుకొని యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ పెండ్లి మండపం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ మాట్లాడుతూ సుధూర ప్రాంతాల నుండి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు దాహార్తి తీర్చడానికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలు, శ్రేయోభిలాషులు, సంస్థ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. వేలాది మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మా సంస్థ ద్వారా మరిన్ని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు. సాయి కిరణ్, నారాయణ, షరీఫ్, అంజయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్, శివ, మునస్వామి, ప్రదీప్ కుమార్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం

### తిరుమల తిరుపతి దేవస్థానం, కాణిపాకం దేవస్థానం నుండి పట్టు వస్త్రాల సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి దేవస్థానం కాణిపాకం నుంచి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టు వస్త్రాలు అందజేయడం జరుగుతుంది. అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తెలిపారు. లితిరుమల తిరుపతి దేవస్థానం తరఫున శివయ్యకు పట్టు వస్త్రాలులి తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల నుంచి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తెలిపారు.



## సీఎం చిత్తూరు జిల్లా పర్యటనపై కలెక్టర్ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం రానున్నారని, సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఏఎస్ఎల్‌లో ( ముందస్తు భద్రత లైజన్) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల మార్చి 1న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి చిత్తూరు జిల్లాలో గంగాధర నెల్లూరు మండలంలో ఎన్టీఆర్





భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటానికి హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్లనున్నారనీ, తిరిగి మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటుపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మన్నే, ఏఎస్పీ లు శ్రీనివాస రావు, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

## రథోత్సవంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం 1982 -83 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల సూపర్ స్నేహితులు మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు. సూపర్ స్నేహితుల ద్వారా ఘనీయంగా ఉగాదికి, మహా శివరాత్రికీ అందరూ ఒకతాటి మీదకి వచ్చి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సూపర్ స్నేహితుల మిత్ర బృందం ప్రెసిడెంట్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1982-83 సంవత్సరంలో చదివిన పదో తరగతి విద్యార్థులు సూపర్ స్నేహితుల మిత్ర బృందంగా ఏర్పడి గత 15 సంవత్సరాలుగా రథోత్సవం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి సంవత్సరం ఉగాది, మహాశివరాత్రి ఉత్సవాలలో ఈ సూపర్ స్నేహితుల మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ రోజున సుమారుగా 2000 మందికి పంపిణీ చేశామన్నారు. తమ మిత్రబృందంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలిగిన కలిసికట్టుగా ఉంటూ వారికి మేమున్నాం అంటూ




భరోసాగా నిలబడుతున్నామన్నారు. ప్రజలకుసేవా, సాయం చేయాలనే ఉద్దేశంతో తామంతా ఒక కమిటీగా ఏర్పడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, సూపర్ స్నేహితుల మిత్ర బృందం ప్రెసిడెంటు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొట్లులూరు రవిచంద్ర, వైస్ ప్రెసిడెంట్‌లు ఎన్ఎస్. రాఘవన్, ఎస్ మణి, ట్రెజరర్ పట్టెం సురేష్ బాబు, కార్యదర్శిలు షేక్ అబ్దుల్ జబ్బార్, పముజుల అమృతమ్మ, ఎస్. రమణ, సభ్యులు ఎన్ వెంకటేష్, పి. రమ, అత్తిరాల భాస్కర్, షేక్ అక్బర్ భాషా, చిర్రి గోపాల్, రెడ్డిపల్లి ప్రసాద్, రాజేంద్ర, వేడం కృష్ణయ్య, బిందు కుమార్, అనిల్ పాల్గొన్నారు.

### జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు

## మూడు నెలల పొడిగింపు: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు మార్చి 1, 2025 నుండి మే 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, గురువారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్



కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి మే 31, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, తిరుపతి వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలియజేశారు.

## వైభవంగా వాయులింగేశ్వరుని రథోత్సవం



(మొదటిపేజీ తరువాయి)

గురువారం ఉదయం వాయులింగేశ్వరుని రథోత్సవం వైభవంగా నిర్వహించారు. క్షీర సాగర మధనంలోని గరళాన్ని తన కంఠంలో దాచుకుని సమస్త బ్రహాండాన్ని రక్షించిన కైలాస వాసునికి బ్రాహ్మ రథసారధిగా శ్రీకాళహస్తిలో రాదోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. రథోత్సవం సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ఆలయంలోను అలంకార మండపం నుంచి ఊరేగింపుగా తేరు వీధిలోని నెప్పల మండపానికి చేర్చారు. ఆలయ ప్రధానఅర్చకులు, గురుకుల్‌ల పర్యవేక్షణలో సంకల్ప పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదమాన్త్రోత్సారణల నడుమ స్వామి అమ్మవార్లకు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు హరహర మహాదేవ. జై జై కాళి. జై భద్రకాళి అంటూ నినదిస్తూ స్వామి అమ్మవార్ల రథాలను పక్క పక్కన ఉంచారు. స్వామి అమ్మ వార్ల రథాలకు భక్తులు కర్పూర నీరా జనాలు పలుకగా నాలుగు మాడా వీ ధుల్లో రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం సందర్భంగా చతుర్మాడా వీధులు భక్తులతో కిక్కిరిసి పోయాయి. రథాలపై భక్తులు మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు, ఈఓ బాపిరెడ్డి, సేవా కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116